క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన ముస్లిం కమిటీ అధ్యక్షుడు



వేములవాడ: ఇటీవల జరిగిన టౌన్ ముస్లిం కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన అక్రం పాషా శుక్రవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పెండింగ్‌లో ఉన్న షాదీఖానాకు నిధులు మంజూరుచేయించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట రియాజ్, కలీం, శకీల్, ఇంతియాజ్‌లు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



అంగన్‌వాడీ చిన్నారులతో జిల్లా శిశు సంక్షేమాధికారి లక్ష్మీరాజం

చందుర్తి: మండలకేంద్రంలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా శిశు సంక్షేమాధికారి లక్ష్మీరాజం శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ రిజిస్ట్రర్లు, స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. పౌష్టికాహారం, ఆరోగ్య లక్ష్మీ భోజనాన్ని పరిశీలించార

ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న చిక్కాల రామారావు

సిరిసిల్లటౌన్: హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యశాల యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సెస్ సంస్థలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. సంస్థలో పనిచేసే ఉద్యోగులు, పాలకవర్గం మొత్తం 236 మంది క్యాంపులో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి, సెస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.శ్రీనివాస్‌రెడ్డి, ఏఏవోలు రాజేందర్, జేఏవో ఉమారాణి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లి డబుల్ బెడ్‌రూం సముదాయం (కేసీఆర్ నగర్)లో శుక్రవారం లయన్స్ క్లబ్ సిరిసిల్ల, డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటబుల్ ఐ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 22 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయాల్సిందిగా గుర్తించారు. రేకుర్తి ఆస్పత్రి చైర్మన్ లయన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేశ్, సిరిసిల్ల లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బచ్చు భానుచందర్, పీడీజీ లయన్ అనంతుల శివప్రసాద్, జోన్ చైర్‌పర్సన్ మడుపు నవీన్ రెడ్డి, దోర్నాల శ్యామ్‌సుందర్ రెడ్డి పాల్గొన్నారు.

విలాసాగర్ చెరువులోకి నీరు

బోయినపల్లి: వరదకాల్వలో నీటిని మండలంలోని విలాసాగర్ చెరువులోకి మోటార్ల ద్వారా ఎత్తిపోయడాన్ని శుక్రవారం ప్రారంభించారు. విలాసాగర్ చెరువు ఆయకట్టు రైతులు తమ పంటల సాగుకు వరదకాల్వ నీరును ఎత్తిపోతల ద్వారా విడుదల చేయాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఉదయం ఒక పంపును ఆన్ చేయగా, మధ్యాహ్నం రెండో పంప్ ద్వారా నీటిని విడుదల చేశారు.

హామీలు అమలుచేయాలి

వీర్నపల్లి : ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు. మండలంకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐటీయూ నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత చాలామంది రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, గద్దెనెక్కిన తర్వాత నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, నాయకులు మల్లారపు అరుణ్ కుమార్, నరసయ్య, రాజెల్లయ్య కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

వీర్నపల్లి: మండలంలోని రంగంపేటలో నాయకులు పంబాల హనుమాండ్లు ఆధ్వర్యంలో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. గుగులోత్ యమునకు రూ.25,500, గామ దేవ మల్లయ్యకు రూ.21వేలు, లకవాత్ బిక్కిబాయికి రూ.55వేల విలువైన చెక్కులు అందజేసినట్లు తెలిపారు. బొజ్జ కనకరాజు,పాన్నం దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని బాబాయిచెరువు తండాకు చెందిన పోడు రైతు ఆజ్మీరా రాజు ఆత్మహత్య యత్నానికి యత్నించి చికిత్స పొందుతుండగా మండలకేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో డీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పరామర్శించారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు రాజిరెడ్డి, రవి, బాబు తదితరులున్నారు.

ఎస్సీ వర్గీకరణపై సంబరాలు



వేములవాడ అర్బన్: తిప్పాపూర్‌లో సంబరాలు జరుపుతున్న నాయకులు



రుద్రంగి: మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దళిత సంఘాల నాయకులు



ముస్తాబాద్: పోతుగల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తంచేస్తూ వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్, కౌన్సిలర్ జోగిని శంకర్, మరాటి వెంకటి, సుంకపా శ్రీనివాస్, రిక్షా రాజు, అక్కనపల్లి నరేశ్, లచ్చయ్య, చీరంజీవి తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల అర్బన్ : సిరిసిల్ల పట్టణంలోని పెద్దూర్‌లో అంబేడ్కర్ సంఘం నాయకులు సంబరాలు నిర్వహించారు. తొమ్మిదో వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, అంబేడ్కర్ సంఘం నాయకులు సుంచు దేవయ్య, బడుగు లింగయ్య, స్వామి, రాజయ్య, శ్రీనివాస్, శేఖర్, అశోక్, లక్ష్మణ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత న్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గుండా థామోస్, ఖానాపురం లక్ష్మణ్, బొల్లె మార్క్, లింగంపెల్లి జాన్, మల్యాల మధు, దొబ్బల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు రాచర్లగొల్లపల్లి, రాజన్నపేట, దుమాలలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో మంద కృష్ణమాదిగ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నాయకులు గోపాల్, లందే చంద్రయ్య, అందే బాబు, హనుమంతుబాబు, కృష్ణం రాజు, లింగం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలం పోతుగల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి, మంద కృష్ణమాదిగ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దళిత లిబరేషన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పెద్దిగారి శ్రీనివాస్,రాగట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ బిల్లుపై సుప్రీం కోర్టు తీర్పుపై మండల కాంగ్రెస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మందకష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డీసీసీ కార్యదర్శి తర్రె లింగం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, నాయకులు కట్కూరి దాస్, దాసరి గంగరాజం, శ్రీనివాస్, రాజ్ కుమార్, పెద్ద ఎత్తున దళిత యువ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలకేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, మాజీ ఎంపీపీ వేణుగోపాల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, కత్తెరపాక రవీందర్, కొంకటి శేకర్, అక్కెనపెల్లి ఉపేందర్, మాంకాళి తిరుపతి, కవ్వంపల్లి రాములు, ఎడపెల్లి బాబు తదితరులు ఉన్నారు. అంతకుముందు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.

చెట్ల నరికివేతపై కలెక్టర్ సీరియస్



వీర్నపల్లి(సిరిసిల్ల): రోడ్డు పక్కన పెరిగిన చెట్లను నరికివేస్తుండడంపై కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆగ్రహం వ్యక్తం చేశారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి శుక్రవారం వెళ్లి తిరిగివస్తుండగా చెట్ల నరకడాన్ని గమనించి.. అనవసరంగా చెట్లను తొలగించొద్దని హెచ్చరించారు. మొక్కలు నాటే సమయంలోనే విద్యుత్‌తీగలకు దూరంగా నాటాలని అధికారులకు సూచించారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీధర్



నియామకపత్రం అందిస్తున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడ: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన రాపెల్లి శ్రీధర్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ శుక్రవారం నియామకపత్రం అందించారు. రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, జిల్లా నాయకులు సురువు వెంకటేశ్, అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ, ఎస్సీమోర్చా జిల్లా అధ్యక్షుడు మహేశ్ పాల్గొన్నారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం



కోనరావుపేట: అవగాహన కల్పిస్తున్న అంగన్‌డీ టీచర్లు

కోనరావుపేట: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగలక్ష్మి అన్నారు. కోనరావుపేట, నిమ్మపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముర్రుపాలతో కలిగే లాభాల గురించి తల్లులకు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజ, అంగన్వాడీ టీచర్లు అఖిల, శారధ, జ్యోతి, విజయ, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో..

మండలంలోని గొల్లపల్లి(వట్టిమల్ల) అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలతోనే బిడ్డకు మేలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

రుద్రంగి: తల్లి పాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ మమత పేర్కొన్నారు. శుక్రవారం తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతలపై వివరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి ప్రసన్న, అంగన్‌వాడీలు, ఆశాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరులో తల్లిపాల వారోత్సవాలను ఐసీడీఎస్ సెక్టార్ సూపర్ వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెద్దలింగాపూర్, కందికట్కూర్ సెక్టార్ల సూపర్‌వైజర్ సూర్యకళ మాట్లాడుతూ పిల్లలకు ఆరునెలల వరకు తల్లిపాలు తాగించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు అబిదా భాను, నాగమణి, కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగ అరెస్టు



ఇల్లంతకుంట: బైక్ దొంగిలించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. అంతగిరికి చెందిన గొల్లపల్లి రమేశ్ ద్విచక్రవాహనం గురువారం పోచమ్మ ఆలయం వద్ద నిలిపి ఉంచాడు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా జంగారెడ్డిపల్లె గ్రామ కమాన్ దగ్గర ద్విచక్రవాహనంతో అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తిని విచారించగా బైక్‌ను దొంగిలించినట్లు చెప్పాడు. సిద్దిపేటకు చెందిన వల్లెపు దేవదాసుగా గుర్తించామని, అతడిపై ఇప్పటికే రెండు కెసులు ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలి

వీర్నపల్లి: మండలంలోని లాల్‌సింగ్ తండా, అడవి పదిరలో ఉన్న పాఠశాలలను శుక్రవారం సందర్శించి పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాలపెల్లి మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. లాల్‌సింగ్‌తండా పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో విష్ణు, రాబిన్సన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రైతుల సంక్షేమమే లక్ష్యం

తంగళ్లపల్లి: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ తంగళ్లపల్లి అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని అన్నారు. రైతులకు రూ.లక్షన్నర లోపు రుణమాఫీ చేయడంపై హర్షిస్తూ శుక్రవారం మండలకేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సీఎం, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, టౌన్ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు పూర్మాణి రాంలింగా రెడ్డి పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: రైతులకు మాటిచ్చి నిలబెట్టుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డిని వక్తలు కొనియాడారు. శుక్రవారం సిరిసిల్ల అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. రైతులకు రెండో విడత రుణమాఫీ చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరినేని రాము, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని నిరసిస్తూ..

వేములవాడ: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పాపన్నచౌక్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బింగి మహేశ్, నాయకులు పుల్కం రాజు, చిలుక రమేశ్, శ్రీశైలం, పాత సత్యలక్ష్మి, సాబీర్, పీర్ మహమ్మద్, రాజు, యూసుఫ్, బాబూన్, అన్నారం శ్రీనివాస్, ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పాత బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారుర. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేసినందుకు నిరసనగా క్షీరాభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ.. మహిళా ఎమ్మెల్యేలను అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, చెన్ని బాబు, దేవయ్య, దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉనికిని కోల్పోతున్నామనే భయంతోనే...

సిరిసిల్ల అర్బన్: మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో ఉనికిని కోల్పోతున్నామనే భయంతోనే మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డీకే అరుణపై అనుచిత వాఖ్యలు చేయలేదా అని ప్రశ్నించారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క మహిళకైనా మంత్రి పదవి ఇచ్చారా అని, గుర్తుచేశారు. టౌన్ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, టౌన్ మహిళా అధ్యక్షురాలు వెలుముల స్వరూప రెడ్డి, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వైద్య శివప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాంటేషన్ సందర్శన

వీర్నపల్లి: నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిరిసిల్ల అటవీ క్షేత్రాధికారి కల్పనా దేవి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మండలకేంద్రంలోని రాశి గుట్ట ప్లాంటేషన్ శుక్రవారం సందర్శించారు. గొల్లపల్లి సెక్షన్ అధికారి ఎల్ సక్కారం, అల్మాస్పూర్ సెక్షన్ అధికారి బి పద్మలత , వీర్నపల్లి సెక్షన్ అధికారి ఎస్ రంజిత్ కుమార్ బీట్ అధికారులు బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

ఫారెస్ట్ అధికారులకు సన్మానం

సిరిసిల్లటౌన్: జిల్లాలోని ఫారెస్టు అధికారులు బదిలీల నేపథ్యంలో శుక్రవారం అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సామిల్ యజమానుల సంక్షేమ సంఘం సన్మాన కార్యక్రమం నిర్వహించింది. సిరిసిల్ల అటవీశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల వేణుగోపాలా చారి మాట్లాడుతూ..విధి నిర్వహణలో సేవాభావంతో మెదిలిన అధికారులను అభినందనలు తెలిపారు. బదిలీపై వెళ్లిన, వారి స్థానంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అధికారులను సన్మానించారు. జిల్లా సామిల్ యజమానులు పాల్గొన్నారు.

పంపుహౌజ్ మోటార్లు ప్రారంభం

చందుర్తి: మండలంలోని మల్యాల శివారులోని జోగాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పంపుహౌజ్ మోటార్లను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. మండలంలో ఆశించిన మేర వర్షం కురవకపోవడంతో చెరువులను నింపేందుకు పంపుహౌజ్ మోటార్లతో నీటిని నింపుతున్నట్లు తెలిపారు. దీంతో రైతులకు సాగునీటి ఇబ్బందులు తప్పుతాయన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఈఈ సంతు ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జిల్లా కార్యదర్శి గొట్టే ప్రభాకర్, సంటి ప్రసాద్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కూలిన ఇల్లు.. తప్పిన ప్రమాదం

ఎల్లారెడ్డిపేట: ఎడతెరపి లేని వర్షాలకు ఓ ఇల్లు ప్రమాదవశాత్తు కూలిపోగా ఇంట్లో ఉన్న వారికి త్రుటిలో ప్రమాదం తప్పింది. రాచర్లబొప్పాపూర్‌కు చెందిన మహమ్మద్ అబ్దుల్ ఖలీల్ న కుటుంబ సభ్యులతో కలిసి ఇల్లు ప్రమాదం పొంచి ఉందన్న అనుమానంతో పక్కింట్లో పడుకున్నారు. శుక్రవారం ఉదయం ఇంట్లోకి రావడంతో ఒక్కసారిగా పైకప్పు కింద కూలడంతో ఇంట్లో నుంచి బయటకు పరుగులు తీశారు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. కాగా ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు, వంట సామగ్రి దెబ్బతిన్నాయి. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

‘స్వచ్ఛదనం - పచ్చదనం’ విజయవంతం చేయాలి



చందుర్తి: సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి



కోనరావుపేట: డీఆర్డీఏ పీడీని సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

చందుర్తి: సమష్టి కృషితో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రవీందర్ రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంపై అవగాహన సదస్సును మండల ప్రత్యేధికారి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నిగ్రామాల్లో ఈనెల 5 నుంచి 9వ వరకు పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్నిశాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో బండి ప్రదీప్‌కుమార్, ఐకేసీ ఏపీఎం రజిత, జీపీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, వీవో అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: గ్రామాల్లోని ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్డీఏ పీడీ శేషాద్రి అన్నారు. మండలంలో శుక్రవారం నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పారిశుధ్యం పరిశీలించారు. పీడీ శేషాద్రి, ఎంపీడీవో శ్రీనివాసమూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెద్యాధికారి వేణుమాధవ్, సీహెచ్‌వో కృష్ణమూర్తి, సూపర్‌వైజర్ రశీద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంపై వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జీపీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ఈనెల5 నుంచి 9 వరకు నిర్వహించనున్నామన్నారు. గ్రామాల్లో మొక్కలు నాటాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ మహేశ్, పంచాయతీరాజ్ ఏఈ పవనకుమారి పాల్గొన్నారు.

రుద్రంగి: ప్రభుత్వం ఈనెల 5 నుంచి చేపట్టనున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంపై గ్రామ పంచాయతీలో మండల స్పెషల్ ఆఫీసర్ రాధాబాయి, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో నటరాజ్, ఎంపీవో సుధాకర్ అధికారులకు అవగాహన కల్పించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



ముస్తాబాద్: వాహనాలు తనిఖీలు చేస్తున్న సీఐ మొగిలి, ఎస్సై గణేశ్

ముస్తాబాద్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి హెచ్చరించారు. ఎస్సై గణేశ్‌తో కలిసి శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. సీఐ మాట్లాడుతూ మైనర్లకు ద్విచక్రవాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యంతాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు.

రుద్రంగి : మద్యంతాగి వాహనం నడిపి పోలీసులకు పట్టుబడిన వారికి వేములవాడ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కావేటి సుజన జరిమానా విధించినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. ఐదుగురికి రూ.వెయ్యి చొప్పున, ఒక్కరికి రూ.2వేలు జరిమాన విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

వేములవాడఅర్బన్: వేములవాడ మూలవాగు బ్రిడ్జిపై శుక్రవారం వేములవాడ టౌన్ ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమాన విధించారు. కార్ల అద్దాలకు బ్లాక్ రేడియం స్టిక్కర్లను తొలగించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వసంతరావు

ఎల్లారెడ్డిపేట: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో వసంతరావు, జాతీయ కీటక నియంత్రణాధికారి రాజగోపాల్ కోరారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లోని పీహెచ్‌సీలను శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామాల్లో డ్రైడే నిర్వహణను పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో దోమతెరలు వాడాలని సూచించారు. కాచి, చల్లార్చి వడబోసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. జ్వరం, విరోచనాలు ఉంటే వెంటనే ఆస్పత్రికి రావాలని తెలిపారు. ఇన్‌చార్జి మండల వైద్యాధికారులు స్రవంతి, చిరంజీవి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు బాలచందర్, ఆంజనేయులు, పీహెచ్ఎన్ రజినీ, సూపర్‌వైజర్ పద్మ పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయంలో వేద పఠనం



సిరిసిల్లకల్చరల్: పట్టణంలోని శ్రీ శివ భక్త మార్కండేయ ఆయల నిర్మాణంలో భాగంగా శుక్రవారం వేద పఠన కార్యక్రమం నిర్వహించారు. త్వరలో నిర్వహించ తలపెట్టిన శ్రీచండీ మహాయాగం, నూలు పౌర్ణమి వేడుకల నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలోని యాగ స్థలంలో పద్మ పురోహితులు పలువురు వేద పఠనం చేశారు. కల్యాణార్థం నిర్వహించనున్న చండీయాగంలో పట్టణ ప్రజలు పాల్గొనాలని పట్టణ పద్మశాలీ సంఘం ప్రతినిధి గోలి వెంకటరమణ కోరారు.

‘ఎస్సీలపై కుట్ర జరుగుతోంది’

గంభీరావుపేట: మందకృష్ణను పావుగా వాడుకుంటూ ఎస్సీలపై కుట్రలు జరుగుతున్నాయని, ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీకి అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని తప్పుబట్టారు. సమావేశంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు లక్కం బాబు, జిల్లా కార్యదర్శులు నల్ల రాజ్‌కుమార్, బండ రమేష్, నాయకులు రాజయ్య, వికాస్‌బాబు, అనిల్‌కుమార్, మనోజ్‌కుమార్, సుదర్శన్, రాకేష్, రాంచంద్రం, సతీష్‌లు పాల్గొన్నారు.

కోనరావుపేట ఎస్సైగా శేఖర్‌రెడ్డి

కోనరావుపేట: కోనరావుపేట ఎస్సైగా కే. శేఖర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఆంజనేయులు కామారెడ్డికి బదిలీ కాగా, ఆయన స్థానంలో ముస్తాబాద్‌లో పనిచేస్తున్న శేఖర్‌రెడ్డిని కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

బదిలీపై వెళ్లిన ఎస్సైకి సన్మానం

బదిలీపై వెళ్లిన కోనరావుపేట ఎస్సై ఆంజనేయులును పలువురు సన్మానించారు. గతేడాదిగా పనిచేసిన ఆయనను కామారెడ్డికి బదిలీ చేయగా పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు గురువారం ఠాణాలో సన్మానించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట: మండలంలోని లింగన్నపేటకు చెందిన పార్వతి మహేశ్(35) మద్యానికి బానిసై, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. జేసీబీ డ్రైవర్‌గా పనిచేసే మహేశ్ మద్యానికి బానిసై, అప్పులపాలయ్యాడు. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కోనరావుపేట: మండలం మరిమడ్ల గ్రామంలోని ఏకలవ్య గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అన్నిరకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అరుణ్, ఏఎన్ఎం జ్యోతి, ప్రిన్సిపాల్ రామ్‌సూరజ్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

బోయినపల్లి: మండలంలోని సీలోజిపల్లి గ్రామ, ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు తాళ్లపల్లి శ్రీనివాస్ అనే యువకుడు శుక్రవారం నోటుబుక్స్, పెన్నులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు ఉన్నారు.